సంపుటి;2 మే -2011 సంచిక - 9

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## మిజోరాం రాష్ట్ర రాజధానిలో దైవజనులు శాంతవర్ధన్‌గారు వారి బృంద పరిచర్య

రాష్ట్రప్రధాన కార్యదర్శికి ( chief secratary ) దైవజనునిచే ప్రత్యేక ప్రార్థనలు

కొండలపైని గృహాలు







సరిహద్దుదాటి బర్మా నుండి వచ్చినవారిలో కొందరు









పొరుగు దేశాలకు మిషనరీలుగా ప్రతిష్టించుకున్న యువతీలు యువకులు















విద్యార్థుల మధ్య పరిచర్య











# ఈస్టర్ పర్వదినానికి ముందురోజు ( 23 ఏప్రిల్ ) గుంటూరు నగరంలో జరిగిన Run for Jesus ( యేసు కొరకు పరిగెత్తు ) 5k.m.Run కార్యక్రమం



# Happy Birthday

**దైవజనులు శాంతవర్ధన్‌గారి జన్మదినం మే 22 ఆదివారం**

ఆరాధన - గుంటూరు, కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్ చర్చిలో (ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు)













1972 - పెండ్లి ఫోటో



2011 - ప్రస్తుత ఫోటో



దేవుడు ముమ్మారు మరణం నుండి తప్పించి ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో గత 39 సంవత్సరాలుగా తన ఆత్మతో అభిషేకించి బలంగా వాడుకొంటూ లక్షలాది మందికి ప్రభుని సువార్తను వినిపించే కృప పొందుతున్న దైవజనులు, అంతర్జాతీయ సువార్తికులు బిషప్ డా. యం.యస్. శాంతవర్ధన్‌గారి నిమిత్తం వారికుటుంబం నిమిత్తం, వారు స్థాపించిన అంతర్జాతీయ సంస్థ Good News Messengers 12 దేశాల పరిచర్యల నిమిత్తం ఎల్షద్దాయ్ సంఘాల వాసం ప్రజలందరు దేవుడు వారికి మరింత ఆయురారోగ్యాలిచ్చి వాడుకోవాలని ప్రార్థించుచున్నాము

— ఎడిటర్ మరియు సిబ్బంది, అద్భుతఘడియ, గుంటూర్

**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | | |
|---|---|---|---|
| ప్రతి సోమవారం<br>ఉదయం గం. 6-30 ని.లకు<br>శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం<br>ఉదయం గం. 6-30 ని.లకు<br>ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం<br>రాత్రి 8 గంటల నుండి<br>8.30 ని.ల వరకు<br>రక్షణ T.V. ఛానెలో | ప్రతి శనివారం రాత్రి<br>7.30 గంటల నుండి 8 గంటల వరకు<br>[illegible] T.V. ఛానెల్లో [illegible] |

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 4th Line, GUNTUR - 522 004.

## Happy Birthday

**దైవజనులు శాంతవర్ధన్‌గారి జన్మదినం మే 22 ఆదివారం**

ఆరాధన – గుంటూరు. కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్ చర్చిలో (ఉదయం 11గం॥ల నుండి మధ్యాహ్నం 2గం॥ల వరకు)













1972 – పెండ్లి ఫోటో



2011 – ప్రస్తుత ఫోటో



దేవుడు ముమ్మారు మరణం నుండి తప్పించి ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో గత ౩౯ సంవత్సరాలుగా తన ఆత్మతో అభిషేకించి బలంగా వాడుకొంటూ లక్షలాది మందికి ప్రభుని స్వరాన్ని వినిపించే కృప పొందుకున్న దైవజనులు, అంతర్జాతీయ సువార్తికులు బిషప్ డా.యం.యస్.శాంతవర్ధన్‌గారి నిమిత్తం వారికుటుంబం నిమిత్తం, వారు స్థాపించిన అంతర్జాతీయ సంస్థ Good News Messengers 12 రకాల పరిచర్యల నిమిత్తం ఎల్షద్దాయ్ సంఘాల కొసం ప్రజలందరు దేవుడు వారికి మరింత ఆయురారోగ్యాలిచ్చి వాడుకొనేలా ప్రార్థించమనవి

– ఎడిటర్ మరియు సిబ్బంది. అద్భుతఘడియ. గుంటూర్

**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | | |
|---|---|---|---|
| ప్రతి సోమవారం ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 8.30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెలో | ప్రతి శనివారం రాత్రి 7.30 గంటల నుండి 8 గంటల వరకు సువార్తవాణి T.V. ఛానెల్లో గుంటూరుజిల్లా |


Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593


To

If undelivered please return to :


ADBHUTHA GHADIYA
**P.O. Box - 306,**
**Kannavarithota 4th Line,**
**GUNTUR - 522 004. A.P. INDIA**



**Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 4th Line, GUNTUR - 522 004.**

# అద్భుతఘడియ

Volume-10, May-2011


Chief adviser




అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్ట్‌బాక్స్ -306**

**హేనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా



సంవత్సర చందా రూ. 200/-లు.

విడిప్రతి రూ. 20/-లు




## సంపాదకీయ శుభ సందేశం

ప్రభువు నామమున మన పత్రికా పాఠకులందరికీ శుభాకాంక్షలు.

ఏప్రెల్ నెల అనేకమైన చోట్ల పరిచర్యకార్యాలు జరిగాయ్. దైవజనులు శాంతవర్ధన్‌గారు హైదరాబాద్, మిజోరాం(ఐజోల్), కలకత్తా మొదలైన అనేక ప్రాంతాలను దర్శించి పరిచర్యను జరిగించారు. 23వ తేది'యేసు కొరకు పరుగెత్తు' 5 కిలో మీటర్ల పరుగు కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆరాధన టి.వి. ఛానెల్ వారు గుంటూర్‌లో మన గుడ్ న్యూస్ మెసెంజర్స్ వారిద్వారా జరిగించారు. కార్యక్రమ కన్వీనర్‌గా నన్ను కార్యక్రమ కో-ఆర్డినేటర్ దైవజనులు శాంతవర్ధన్‌గారు నియుక్తం చేశారు. లూథరన్ చర్చీల కాపరులు, బాప్టిస్ట్ చర్చి యితర సంఘాల కాపరులు, సభ్యులు ఎంతగానో సహకరించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి దేవుని మహిమపరచారు.

గుడ్ న్యూస్ మెసెంజర్స్ 12 రకాల పరిచర్యలు సంవత్సరాల తరబడి నేటికి విజయవంతంగా సాగడానికి గల కారణం కేవలం దేవుని కృపాకనికరాలు మరియు దేవుడేర్పరచుకున్న ప్రత్యేకమైన సాధనం అంతర్జాతీయ సువార్తికులు దైవజనులు మాతండ్రిగారైన బిషప్.డా.యం.యస్.శాంతవర్ధన్‌గారే! వారినుండే పరిచర్యకవసరమైన స్ఫూర్తిని మేం పొందుకుంటున్నాం.

కాలినడకన, సైకిల్లో, స్కూటర్లో, బస్సులో, రైల్లో, యిప్పుడైతే కార్లలో సుదూర ప్రాంతాలు సైతం పర్యటించి 39 సంవత్సరాలుగా 30 దేశాలకు పైగానే వారు పలుదేశాల్లో ఏ సంస్థ అండలేకున్నా, కేవలం విశ్వాసం మీద ఆధారపడి యింతకాలం పరిచర్య జరిగించడం మిక్కిలి ఆశ్చర్యకరం! అన్ని కులమతాలకు చెందిన వారు, విదేశీయులు సైతం వారిచేత బాప్తిస్మం పొందుకున్నారు. స్వయాన ఆయన దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 5వేల మందికి స్వహస్తాలతో బాప్తిస్మమిచ్చారు. లక్షలాది మందికి సువార్తను ప్రకటించారు. వారి పరిచర్యలో ప్రభువు అనేకమైన విశేషమైన అద్భుతాలను, సూచకక్రియలను జరిగించి తన మహిమను కనపరచారు.

ముమ్మారు మరణమునుండి ప్రభునికృప వలన వారు తప్పించబడ్డారు. శాంతవర్ధన్‌గారు 2005లో గుండె ఆగిపోయి మృతిచెందికూడా ప్రభుని వలన సజీవునిగా లేపబడ్డాడు. హల్లెలూయా! అనేకులకు ఆయన వొక వింతగా, మిరకల్‌గా వున్నాడు. ఆయన ప్రార్ధనలవలన అద్భుతాలను ప్రభునినుండి పొందుకున్న వేలాదిమంది ముఖ్యంగా అన్యులు ఆయననొక ప్రవక్తగా భావిస్తారు. ఆయన ఏదిపలికితే అది జరిగి తీరుతుందని వారి ప్రగాఢ విశ్వాసం. ప్రతిరోజు వచ్చే వందలాది ఫోన్లకు గాఢనిద్ర నుండి సైతం మేల్కొని వారు వొక నిమిషం ప్రార్ధన చేయగానే దేవుని శక్తి విడుదలై ఫోన్ చేసిన వారికి తక్షణ అద్భుతాలను జరగడం చూసి మేమనేకసార్లు ఆశ్చర్యచకితులమైపోయేవారము.

కానీ ఆయన అయితే 'అసలు నేను ప్రభుని పేరెత్తడానికి కూడా అర్హతలేని వాన్ని. ప్రధాన పాపిని. ప్రభువునన్నెందుకు ఎలా ఎన్నుకున్నాడో నాకిప్పటికీ ఆశ్చర్యమే. నేను కేవలం ప్రభుని పాదధూళిని మాత్రమే అని అంటారు.

నేను కేవలం ప్రార్ధన మాత్రం చేస్తున్నాను. అద్భుతాలన్నీ ప్రభువే జరిగిస్తున్నాడు. పేరు మాత్రం నాకొస్తోంది. ఇది చాలా శోచనీయం అంటారు. సమస్త ఘనతా మహిమా ప్రభావాలు ప్రభునికే చెందాలి అని దృఢంగా పలుకుతారాయన.

## మే నెల 22 ఆదివారం శాంతవర్ధన్ గారి జన్మదినం

దేవాది దేవుడింకా ఆయనకు మెండైన బలాన్ని ఆయురారోగ్యాలనిచ్చి లక్షలాది మందికి యింకనూ దీవెనకరంగా వుండేలా మన పాఠకులందరూ ప్రార్థించమనవి.

ప్రార్ధనాపూర్వకంగా వారు నిర్మించ తలపెట్టిన ఆధ్యాత్మిక కేంద్రం **ABODE OF GOD'S GLORY** దైవిక మహిమశాల వచ్చే సంవత్సరానికల్లా రూపుదిద్దుకొనునట్లు పాఠకులందరూ ప్రార్థించి కానుకలు పంపి ఈ దైవకార్యక్రమంలో ఆత్మ నడుపుదలతో పాలిభాగస్తులై మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందమనవి.

ఇట్లు
ప్రభువునందు
మీ ఎడిటర్
**షాలి**


**సమృద్ధిజీవం ఉచిత కరస్పాండెన్స్ కోర్సులు**

'సమృద్ధిజీవం' ఉచిత కరస్పాండెన్స్ కోర్సులు(తెలుగు, ఇంగ్లీషు భాషలలో)చేయదలచినవారు నేడే మాకు మీ అడ్రస్‌తో పాటు ఫోన్ నంబర్‌ను సవివరంగా నేడే మాకు వ్రాయండి

మా అడ్రస్: సమృద్ధిజీవం కోర్సులు, శ్రీ. M.S.వికాంత్ వర్ధన్, డైరెక్టర్, పోస్ట్‌బాక్స్318, గుంటూరు-522004.

# శక్తిచేత కాదు బలము చేత కాదు

*"శక్తి చేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను". ~ జెకర్యా 4:7.*



బిషప్.డా.శాంతవర్ధన్

# అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

## యెహోవా ఆశీర్వాదం - స్వానుభవాలు

నిజంగా దేవుడొకరిని ఆశీర్వదిస్తే దానికి అంతే వుండదు. ఆయన ఎంతైనా ఆశీర్వదించగలడు. ఆయన శ్రీమంతుడైన దేవుడు. తృప్తిగా తినిన తర్వాత కూడా గంపలు, గంపలు, మిగిలిపోవునంతగా ఆశీర్వదించే దేవుడు మన దేవుడు. లోభులు పరలోకాన్ని స్వతంత్రించుకోరు.(Iకొరింధి6:10).

అందుకే దావీదు యెహోవా దేవుని ఆశీర్వాదాన్ని కాంక్షిస్తూ **"యెహోవా నీవు ఆశీర్వదించిన యెడల అది ఎన్నటికిని ఆశీర్వదింపబడి యుండును" అని పలికాడు(Iదిన17:27).**

పరలోక రాజ్యాన్ని, నీతిని మొదట మనం వెదకినట్లైతే మనకవసరమైనవన్నీ ప్రభువు దయచేస్తాడని వాక్యం చెబుతోంది(మత్తయి6:33)

"చాలా సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన యిది. నేను,నాకుమారుడు జేకి (సంగీత దర్శకుడు) దక్షిణాఫ్రికా దేశానికి ఆహ్వానించబడ్డాం. మా మధ్యకు వచ్చి 40రోజులు పరిచర్య జరిగించమని అక్కడి పెద్ద సంఘమొకటి మమ్మునాహ్వానించింది. వారికాదేశంలో అనేకమైన బ్రాంచి సంఘాలు కూడా వున్నాయ్. అయితే మా టికెట్లను మేమే కొనుక్కొని రావాలని వారు చెప్పారు. అప్పట్లో నాకొక స్వంత ఇల్లు కూడా లేదు. కాలేజిలో జీతాలు కూడా క్రమంగా వచ్చేవి కావు. మాఇద్దరికి విమాన టికెట్ల ఖర్చు ఎంతవుతుందని ట్రావెల్ ఏజెంట్‌ను అడిగితే 3లక్షల రూపాయలవుతుందని,వారంలోగా డబ్బు కడితేనే టికెట్లు దక్కుతాయని లేకుంటే బ్లాక్ చేసిన టికెట్లు రద్దయిపోతాయని వారు స్పష్టం చేశారు.

నా చేతిలో అప్పుడు చిల్లి గవ్వ కూడా లేదు. ప్రతి బ్యాంకుకు వెళ్లి 3లక్షలు అప్పుకావాలని అడగడం ప్రారంభించాను. కుదవ పెట్టడానికి మీకు స్థలాలు, ఇల్లు, పొలాలు, బంగారులాంటివి ఏమైనా వున్నాయా? అని వారడిగితే నేను ఏమీలేవని చెప్పాను. అట్లైతే మీకు అప్పివ్వడం కుదరదు వెళ్లండని వారు చెప్పారు.

నేను చాలా విచారంలో మునిగిపోయాను. మీరే ముందు విమానం టికెట్లు పంపండి. అప్పుడొస్తాం అని నిర్వాహకులను అడగడానికి నామోషి అనిపించిందినాకు. ఇక సౌతాఫ్రికా మిషనరీ ట్రిప్ రద్దయిపోయినట్లేనని భావించాను. అటువంటి పరిస్థితుల్లో నాకు అకస్మాత్తుగా రాయలసీమలోని వొక పట్టణం నుండి వొక సహోదరి ఫోన్ చేసింది. 2 నెలలు వ్యవధిలోనే తన తల్లి, చెల్లి ఇద్దరూ మరణించారని, తాను ఎంతో ఏకాకిగా వ్యధచెందుతున్నానని తనను ఓదార్చేవారే కరువయ్యారని నేను వచ్చి ఆమెకు వాక్యం చెప్పి ఓదార్చి, ఆదరించి ప్రార్ధించాలని ఆమె కోరింది. నాకైతే దక్షిణాఫ్రికా పర్యటన మీదే మనసుంది.'చూద్దాం!' అని చెప్పాను ఆ సహోదరితో. ఎందుకంటే నేనొకసారి 'వస్తానని మాటయిస్తే ఆరునూరైనా ఆ సభకు వెళ్లడానికే ప్రయత్నిస్తాను.

కానీ ఆరాత్రి ప్రభువు నాతోమాట్లాడాడు. 'నీవు ఎవరి సేవకునివి?' అని అడిగాడు. 'నీ సేవకున్నే' అని బదులు చెప్పాను.

'నీ కార్యక్రమాలు ఎవరు నిర్ణయించాలి?' అని ప్రశ్నించాడు, ఆత్మ తండ్రి. 'మీరే ప్రభువా' అన్నాను. అయితే అ సహోదరి వద్దకు వెళ్లు. దు:ఖితుల కన్నీరు తుడిచి ఆదరించడానికి, నా నిమిత్తం ఆత్మలను సంపాదించడానికే నేను నిన్ను ఏర్పరచుకొంది' అన్నాడు. 'అయితే దక్షిణాఫ్రికా విషయం ఏం చేయాలి?' అని అడగాలనిపించినా అడగలేకపోయాను.

తిన్నగా రాయలసీమలోని ఆ సోదరివున్న పట్టణానికి వెళ్లాను. ఆమె సమాధుల తోటలోనే అనుదినం దు:ఖిస్తూవుంది.ఎప్పుడూ ఎంతో బిజీగా వుండే నేను అసలు రానను కుందామె. నన్ను చూసి ఆశ్చర్యపోయింది. అనందించింది.

కార్యక్రమాలన్నీ చాలా చక్కగా జరిగాయ్. ఆమె ఎంతగానో ఆదరింపబడింది. నేను తిరిగి గుంటూరుకు రైలెక్కే సమయానికి కొంచెం ముందుగా ఆమె నాకొక కవర్ అందించింది. దైవసేవకులకు పరిచర్య జరిగించింతర్వాత కవర్‌లో కానుకలు పెట్టియివ్వడం మామూలే గదా అని నేను కవర్ మడిచి జేబులో పెట్టుకోబోయాను.'అయ్యా! చెక్కు మీ పేరు మీద వ్రాశాను. దేవుడు మీకిది యివ్వమని స్పష్టంగా చెప్పాడు అని చెప్పింది.

ఒకసారి నేను కవర్ విప్పి చెక్కు తీసి చూసి ఆశ్చర్యచకితున్నైపోయాను. ఎందుకంటేసరిగ్గా 3లక్షల రూపాయలకు చెక్కు వ్రాసిచ్చిందినాకామె. నాకు విదేశాల్లో కూడా ఎవరూ వొకేసారి అప్పట్లో అంత పెద్ద మొత్తం యిచ్చి వుండలేదు.'అమ్మా! ఇంతగొప్ప బిజీగా వుండే సేవకుడు నేను పిలువగానే వచ్చి పరిచర్య జరిపించాడని నీవు ఎమోషన్లో ఇంతడబ్బు ఇస్తున్నావేమో వద్దు, వద్దు. ఇంత డబ్బు మీకవసరం కావచ్చును'. అని చెక్కు వెనక్కిచ్చాను. ఆమె చాలా నొచ్చుకుంది.

'అయ్యా! వొకరాత్రి నేను దర్శనంలో వొక పక్షి యొక్క తెల్లని, పెద్ద రెక్కలను చూసి ఆశ్చర్యపోయాను. జూవాలజి లెక్చరర్‌గా పనిచేసినా నేను అంత పెద్ద రెక్కలు గల పక్షిని గూర్చి పటాలలో కూడా ఎన్నడూ చూడలేదు,వినలేదు అని అనుకుంటూ పరీక్షగా పరికించి చూస్తే చివరికి పక్షికాదు

ఒక దేవదూత అని నేను కనుగొనగలిగాను.

ఆ దూత నాతో మాట్లాడుతూ 'శాంతవర్ధన్‌ను పిలిపించు. అతడొచ్చి నిన్ను ఆదరించి బలపరుస్తాడు. తర్వాత అతనికీ మొత్తం ఇవ్వు. అతడు తప్పక వస్తాడు. నేనతన్ని పంపుతున్నాను' అని చెప్పిన విషయం స్పష్టంగా చెప్పి నన్ను విభ్రాంతిపరచింది. దేవునికి స్తోత్రం! హల్లేలూయా!

కొన్ని సంగతులు నా మట్టి బుర్రకు అర్థంకానే కావు. క్రిష్ణాజిల్లాలో కామేశ్వరమ్మ ఛౌధరి అనే ఒక స్త్రీ యవ్వన కుమారుడు తప్పిపోయి 7సంవత్సరాలైనా ఎంత వెదకినా ఎక్కడా దొరకలేదు. ఆమె ప్రభుని నమ్ముకొంది. మంచి ప్రార్ధనాపరురాలు. కొడుకు ఆచూకి నిమిత్తం ఎంతో గోజాడ్తూ కన్నీళ్లతో రేయి మొదటి ఝాము నుండి ప్రార్ధించే ఆ వృద్ధురాలికి తెల్లవారు ఝామున ఒక స్వరం వినిపించిందట. ఆ దైవ స్వరం 'శాంతవర్ధన్‌తో ప్రార్ధన చేయించుకో! నీకొడుకు దొరుకుతాడు' అని చెప్పిందట. అప్పట్లో ఆమె ఇంట్లో టి.వి. లేదు.నాపేరు ఎప్పుడూ ఆమె వినివుండలేదు. 'ఎవరబ్బా ఈ శాంతవర్ధనూ?' అనుకుంటూ విజయవాడలో తన ప్రార్ధనా సహవాసిని శ్రీమతి.ధనలక్ష్మీగారి వద్దకు ఏదో పని మీద వచ్చింది. (ఆమె భర్త విజయవాడలో కమర్షియల్ టాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేసేవారు. పేరు హైయర్‌గారు. మాటల్లో ధనలక్ష్మీగారు ఎందుకో ఏదో విషయం మాట్లాడ్తూ శాంతవర్ధన్ అని నా పేరు ప్రస్తావించగానే ఆమె ఉలిక్కిపడింది.(ధనలక్ష్మీగారి పెద్దకుమారుడు డాక్టర్. అతనికి అమెరికాలో సంబంధాన్ని నేనే చూశాను. అతని తమ్ముడు ఉదయ్ మెదడువాపు వ్యాధితో మరణపడకపై వున్నప్పుడు నేను ప్రార్ధించగా దేవుడు ఆశ్చర్యకరంగా అతన్ని మృట్టి సజీవునిగా లేపి సంపూర్ణ ఆరోగ్యాన్ని దయచేశాడు. హల్లేలూయా!)

ధనలక్ష్మీగారి వద్ద నా అడ్రస్ తీసుకొని నన్ను వెతుక్కుంటూ వచ్చిన కామేశ్వరమ్మ 7ఏండ్ల క్రితం తన కుమారుడు తప్పిపోయిన విషయము నావద్ద ప్రార్ధన చేయించుకొమ్మని ప్రభువు చెప్పిన వైనం నాతో చెప్పినప్పుడు నేనసలు నమ్మలేకపోయాను.కానీ ఆమె కోరిక మేరకు తప్పిపోయిన ఆ కుమారుని నిమిత్తం ప్రార్ధించాను. ఆ నెలలోనే ఆమె కుమారుడు ఇంటికి తిరిగొచ్చాడు. హల్లేలూయా!

నా కుమార్తె గర్భవతిగా వున్నప్పుడు 2005లో నేను అపోల్లో ఆస్పత్రిలో వున్నాను. 9 నిమిషాలు నా గుండె ఆగిపోయి తీవ్ర అస్వస్థలో నేనున్నందున కాన్పు విషయం తనకుమార్తెకు (మెర్లిన్ మమత స్లెవెన్స్కీ) సహాయం చేయడానికి నాభార్య అమెరికా వెళ్లలేకపోయింది. కానీ కామేశ్వరమ్మ గారు అమెరికాకు వెళ్లి నా కుమార్తె కాన్పు విషయంలో సహాయం చేసింది.ప్రభువు ఏర్పాటు ఎలా వుంటుందో చూడండి. బైబిల్లో నాకిష్టమైన లేఖనభాగాల్లో ఇదొకటి.

*"మీరువేకువనే లేచి చాలరాత్రియైన తరువాత పండుకొనుచు కష్టార్జితమైన ఆహారము తినుచునుండుట వ్యర్థమే. తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారి కిచ్చుచున్నాడు"(కీర్తన127:2)* కొన్నిసార్లు ప్రభుని కార్యాలు మనకు అర్థం కావు. అర్థం కాకున్నా ఆయన ఆజ్ఞలను పాటించాలి. ఆయన ఆదేశాలకు లోబడాలి.

నాకు చిన్న స్కూటర్ మాత్రముండేది. దానిని ఎవరికైనా బహుమానంగా యిచ్చివేయమని ఆత్మ ఆదేశిస్తే నేను బహుగా అనుమానించాను. అస్సలు దేవుడే నాతో మాట్లాడ్తున్నాడా లేక సాతాను మాట్లాడ్తున్నాడా అనుకున్నాను. ఎందుకంటే నాకుండే వాహనమొకటే దాన్నితరులకిచ్చేయమంటాడా దేవుడు? 2 అంగీలుంటే ఒక అంగీ యివ్వమన్నాడు గదా అని ఆలోచించి దేవుని ఆదేశాన్ని గూర్చి సందేహించడం ప్రారంభించాను.

చివరికి ఒక విశ్వాసిని పిలిచి నా స్కూటర్ తాళం చెవులతనికిచ్చి నీకు నా స్కూటరిస్తున్నాను తీసికెళ్లమన్నాను. అతడు నమ్మలేక పోయాడు.'త్వరగా తీసికెళ్లవయ్యా బాబు!లేకుంటే నా మనసు మారిపోతుందేమో' అని అతని త్వరపెట్టాను. అతడు తీసికెళ్లి పోయాడు. దాంతో నా మనసు కుదుటబడింది. ఈరోజు నాకుగాని, నా పిల్లలకుగానీ నాలుగు కార్లున్నాయ్.విత్తనిదే మనం ఎలా కోసుకోగలం?

*"కన్నీళ్లు విడుచుచు విత్తువారు సంతోషగానముతో పంట కోసెదరు. పిడికెడు విత్తనములు చేత పట్టుకొని యేడ్చుచుపోవు విత్తువాడు సంతోషగానము చేయుచు పనలు మోసికొనివచ్చును".(కీర్తన126:5-6).*

*****

## మీ ప్రార్ధనా అక్కరలు

మీ ప్రార్ధనా అక్కరలు పోస్ట్‌కార్డ్‌పై మీ ఫోన్ నంబర్, వివరమైన అడ్రస్‌తో సహా క్రింది అడ్రస్‌కు పంపండి. సమాధానం అవసరమైన వారు రిప్లైకార్డులు, కవర్లు పెట్టి పంపండి.

అద్భుత ఘడియ ప్రార్ధనాశిఖరం (బిషప్.డా.యం.యస్.శాంతవర్ధన్)
పోస్ట్‌బాక్స్ 306, 27-7-5,
కన్నావారితోట 4వ లైన్, ఎల్షద్దాయ్ చర్చి
గుంటూర్-522004

గమనిక; మీ ఉత్తరాలలో మీ ఫోన్ నంబర్లు తప్పకుండా పంపండి. అలాగైతే దైవజనులు శాంతవర్ధన్‌గారు కొన్నిసార్లు వారే మీకు ఫోన్ చేసి ప్రార్ధనలు చేయవచ్చును.

# మరనాత వేదపాఠశాల - విజయవాడ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

Member-Asia Theological Association





**గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు**

వ్యవస్థాపక అధ్యక్షులు

**COME WITH A VISION - GO WITH A MISSION** **సమర్పణతో రండి - సిద్ధపాటుతో వెళ్ళండి**

| కోర్సులు | కాలపరిమితి | విద్యార్హతలు | బోధనభాష |
|---|---|---|---|
| B.Th | 3 సంవత్సరాలు | ఇంటర్ పాస్ | తెలుగు |
| D.B.S | 2 సంవత్సరాలు | 10వ తరగతి పాస్ | తెలుగు |
| C.B.S | 2 సంవత్సరాలు | 10వ తరగతి పాస్ | తెలుగు |

ఏదేని బైబిల్ కాలేజిలో 2 సంవత్సరాల కోర్సు ముగించుకున్న వారికి B.Th 3వ సం॥లో అవకాశం కల్పించబడును.

*ధరఖాస్తులు పంపవలసిన చివరి తేది జూన్ 5, 2011.

- వ్యక్తిగత శ్రద్ధ, సహకారము, సిద్ధాంత మరియు ఆచరణాత్మక సబ్జెక్టుల సమన్వయము.
- అభిషిక్తులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన
- దేవునితో అద్భుతమైన ఆరాధన, అనుభూతి మరియు మెళకువలు
- విద్యార్థినీ విద్యార్థులకు, వివాహితులకు ప్రత్యేక వసతి.
- శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి సమతూకమైన సమయ విభజన.
- శిక్షణానంతరం సేవచేయుటకు సలహా సహకారాలు అందించబడును.
- కంప్యూటర్, సంగీతము, ప్రత్యేకమైన library తరగతులు.
- Special Spoken English Classes.
- ATA Curriculum.

మరనాత వేసవి వేద శిబిరం ఏప్రిల్ 4 - మే 14 వరకు. సోమ-శుక్ర ఉ॥ 9 గం॥ - 1 గం॥ శిక్షణానంతరం సర్టిఫికెట్ ఇవ్వబడును



Rev A. Viswa Prasad

మరనాత వేదపాఠశాల, విజయలక్ష్మి కాలని,
డొర్ నెం. 54-1-7/22, మహానాడు రోడ్, విజయవాడ-7
ఫోన్ : 0866-2542439, 2540898, 98669 44577
E-mail : mvpvja8@gmail.com



# సత్య సాక్ష్యాలు

## 1. ప్రవక్త మాట నెరవేరింది! తప్పిపోయిన బాబు తిరిగి వచ్చాడు

మేము **ముస్లీం కుటుంబం** నుండి వచ్చాము. నా కుమారుడు యింటి నుండి ఎటో వెళ్లిపోయాడు. ఎటువెళ్లాడో తెలియదు. ఎక్కడ వెతకాలో అర్థం కాలేదు. మాకు తెలిసిన స్థలాలన్నిటిలో వెతికాము. కానీ నా కుమారుడు జాడ తెలియలేదు. మేము శాంతవర్ధన్ అయ్యగారి ప్రార్ధనల గురించి తెలుసుకొని శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు వచ్చి మా బాబు గురించి చెప్పిబాబు తిరిగి యింటికి రావాలని ప్రార్ధించమని కోరాము. అయ్యగారు ప్రార్ధించి రేపే వస్తాడు పో అని చెప్పారు. అయ్యగారు ప్రార్ధించి పలికిన విధంగా మరుసటి రోజే మా బాబు తిరిగి వచ్చాడు. దేవునికే మహిమ.

మరలా కొన్ని రోజుల తర్వాత మాబాబు మరలా యిల్లు వదిలి వెళ్లిపోయాడు. 15 రోజులైనా బాబు తిరిగి రాకపోగా మేము ఎంతో కంగారుతో శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు వచ్చి ప్రార్దన చేయించుకున్నాము.అయ్యగారు ప్రార్ధించిన పిదప ప్రార్ధనాలకించిన దేవుడు 16వ రోజున నా బాబును యింటికి క్షేమంగా తీసుకొని వచ్చాడు. (విశాఖపట్నం వెళ్లాడట) ఎక్కడికి వెళ్లావు? ఎందుకు వెళ్లావని అడిగితే వైజాగ్ వెళ్లాను, ఏమో ఎందుకు వెళ్లానో నాకే తెలియదు నాకు తెలియకుండానే ఇల్లు వదలి వెళ్లిపోతున్నాని చెప్తున్నాడు. ఇప్పుడు బాబును తీసుకొని వచ్చి ఆల్‌నైట్‌ప్రేయర్‌లో సాక్ష్యమిచ్చి అయ్యగారిచే ప్రార్ధన చేయించాము. అయ్యగారు మా బాబును ఏదో దురాత్మ యింటి నుండి వెళ్లిపోయేలా చేస్తుందని గ్రహించి, ఆ దురాత్మను బంధిస్తూ ప్రార్దించారు. మా బాబు యిప్పుడు క్షేమంగా మా వద్దనే వున్నాడు. ప్రార్ధించిన శాంతవర్ధన్ అయ్యగారికి వందనాలు. కార్యం చేసిన దేవునికి మహిమ కలుగును గాక! **---శ్రీమతి.వైదున్నీసా బేగం,గుంటూరు.**



## 2.నేను శాంతవర్ధన్ గారి ప్రవచనం వలన పుట్టిన బిడ్డను

నా పేరు యేసు వరప్రసాద్ ఛౌధురి. శాంతవర్ధన్ అంకుల్ గారి ప్రార్ధనల ద్వారానే నేను ఈ భూమ్మీదకి రావడం జరిగింది. 1987 సం॥లో మా అమ్మ అంకుల్ వద్దకు వచ్చి ప్రార్ధన చేయించుకుంటే నీకు కుమారుడు కలుగుతాడు అని దీవించి ప్రవచించడం వలన దేవుడు నన్ను జన్మింపచేశాడు.1990లో మరలా అమ్మ అంకుల్ దగ్గరకు వచ్చి ప్రార్ధన చేయించుకోగా, అంకుల్ గారు నా నిమిత్తం ఈలాగు ప్రవచించారట."నీ కుమారుడు అన్నిటిలో ఉన్నతంగా వుంటాడు, అది చదువులోనేమి, ఇతర విషయాల్లోనేమీ అన్నిటిలో నీ కుమారుడే మొదటి స్ధానంలో వుంటాడు అని చెప్పారట". అలాగా నేను చదువుతూ ఇంటర్ వరకు వచ్చాక వొకసారి అంకుల్ దగ్గరకు వచ్చి ప్రార్ధన చేయించుకున్నాను . ఆ రోజున అనగా 1990లో నా గురించి ఏమైతే చెప్పారో అవే మాటలు మరలా వారు నాతో చెప్పారు. ప్రవక్త పలికిన మాటలు అక్షరాలా నా జీవితంలో నెరవేరాయి. దేవుడు నన్ను విద్యలో B.Tech వరకు ఎంతగానో ఆశీర్వాదించాడు. దేవుని నామానికే మహిమ కలుగును గాక! నా నిమిత్తం ప్రార్ధించి, ప్రవచించిన శాంతవర్ధన్ అంకుల్ గారికి నా హృదయపూర్వక వందనాలు.అంతేగాక జనవరిలో నాకు అలర్జీ వచ్చి, ఒక కాలు, ఒక చేయి మాత్రమే బొబ్బలొచ్చి మంటగా వుండేవి. మరొక చేయి, కాలు మామూలుగా వుండేవి. అంకుల్‌గారి ప్రార్ధనల ద్వారా, మందులకు తగ్గని చర్మ వ్యాధి మటుమాయం అయిపోయి, సంపూర్ణంగా స్వస్థపరచబడ్డాను. నాకొరకు ఎంతో భారంతో ప్రార్ధించుచున్న అంకుల్‌కి నా వందనాలు. నాపట్ల గొప్ప అద్భుతకార్యాలు చేస్తున్న దేవ దేవునికి మహిమా, ఘనత కలుగును గాక! **---శ్రీ.యేసువరప్రసాద ఛౌధురి, హైదరాబాద్.**



## 3.ఎల్షద్దాయ్ చర్చి నాకిష్టమైన స్థలమని ప్రభువు చెప్పాడు.

నేను ముస్లీం కుటుంబం నుండి వచ్చాను. గత 20సం॥రాల నుండి నాకు శాంతవర్ధన్ అన్నయ్యగారు తెలుసు. నాకు ఏ కష్టమొచ్చినా మొదట అన్నయ్యే నా అండ. అన్నయ్య నా నిమిత్తం ఎంతో ప్రార్ధించేవారు. "అమ్మా! నీవు దేవున్ని నమ్ముకొన్నందున, నీవారు నిన్ను వెలివేస్తారు, నీ బంధువులు నిన్ను రానివ్వరు. అయినా ప్రభువు నిన్ను విడువడు. నీవు ప్రభుని వదలవద్దు" అని చెప్పారు. అన్నయ్య చెప్పినట్లే నావారు నన్ను వెలివేశారు. నా బందువులెవ్వరూ నా దరి చేరలేదు. నా కష్టాల్లో, నష్టాల్లో అన్ని పరిస్దితుల్లో శాంతవర్దన్ అన్నయ్య, ద్వారా ఆదేవుడే నా చెంత వున్నాడు. నాకుమారునికి ఆరోగ్యం ఏమీ బాగాలేక డాక్టర్లు ఇక బ్రతకడని declare చేసిన సమయంలో ప్రార్ధనల ద్వారా దేవుడు నా కుమారుని స్వస్థపరచి అతని అయుష్షును పొడిగించాడు. అంతమాత్రమే గాక అతన్ని అనేక కృపావరాలతో ప్రభువు నింపాడుఅ సమయంలో. బాబు స్వస్థపడిన తర్వాత దేవుని సేవలో బలంగా వాడబడుతుండగా, ఇది దేవుని ఆత్మనా, లేక దయ్యపు ఆత్మనా అని మేము, భయపడ్తూ, కలవరపాటుతో శాంతవర్దన్ అన్నయ్యకు చెప్పి ప్రార్దన చేయించగా అన్నయ్య ప్రార్ధించి, ఏమాత్రం సందేహంలేదు దేవుడాబిడ్డను బలంగా వాడుకుంటున్నాడు. నిశ్చింతగా వుండండి అన్నారు. దేవునికే మహిమ.అంతేగాక నేను కొన్ని రోజుల నుండి వొక సమస్యతో సతమవుతూ ప్రార్ధిస్తుండగా ఆత్మ నన్ను వెళ్లు శాంతవర్దన్ అన్నయ్య గారి ఎల్షద్దాయ్ చర్చికి అని పదే పదే చెప్తుండగా, నేను అక్కడికే ఎందుకు వెళ్లాలి ప్రభువా

అని అడిగినాను.,అందుకు ప్రభువు ఆ స్థలం నేను ఏర్పరచుకొనినది ఆ స్థలమంటే నాకు ఇష్టం, నేను అక్కడ వుంటానని నాతో మాట్లాడాడు దేవుడు. అప్పుడు వెంటనే నేను, ఎల్షద్దాయ్ చర్చికి వచ్చా అన్నయ్య గారితో ప్రార్ధన చేయించుకున్నాను. దేవుడు నా కష్టదినాలన్నిటిని పోగొట్టి నాకు నెమ్మదిని దయచేశాడు. ప్రార్ధించిన శాంతవర్ధన్ అన్నయ్యకు నా హృదయపూర్వక వందనాలు. నాకు తోడై నన్ను నడుపుచున్న దేవునికి మహిమ కలుగును గాక!

---శ్రీమతి.మహబూబి,పొన్నూరు.



## 4.ఎల్షద్దాయ్ చర్చిలో దేవుని మహిమ

## [విడిపోయిన కుటుంబం కలుసుకొంది]

గత కొన్ని నెలలుగా నేను ప్రతి చిన్న దానికి ఎంతో భయపడ్తుండే దాన్ని. ఏ పని చేయాలన్నా, ఎక్కడికి వెళ్లాలన్నా భయం, భయం. నాకు వివాహమై ఇద్దరు బాబులు పుట్టిన తర్వాత ఏకారణం లేకుండానే మా అత్తింటివారు, నా భర్త నన్ను వదిలివేశారు. అప్పుడు నేను డోర్నకల్‌లో గల మా తమ్ముడు గారి యింటివద్ద వుండగా, అక్కడ డోర్నకల్‌లో శాంతవర్ధన్ అయ్యగారి మీటింగ్స్ అప్పుడు జరిగాయి.నేను ఆ మీటింగులకెళ్లి శాంతవర్ధన్ అయ్యగారిచే ప్రార్ధన చేయించుకోగా ఎంతో కాలంగా వున్న నా ఓవర్‌బ్లీడింగ్, మోషన్స్ సమస్య నుండి విడుదల పొందాను. అంతేగాక నా పరిస్దితంతా అయ్యగారికి చెప్పి ప్రార్ధన చెయించుకున్నాను. అయ్యగారి ప్రార్ధన ద్వారా దేవుడు మా అత్తవాళ్ల మనస్సు మార్చి నన్ను తీసుకొని వెళ్లేలా చేసారు. అంతేగాదు నా భర్తకూడా నన్ను చేర్చుకొని నన్ను, నా బిడ్డలను చక్కగా చూసుకుంటున్నారు. యిలా వుండగా నన్ను భయం ఆవరించుకొంది. ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి. శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు రావాలన్నా భయం. ఒక్కదాన్నే వెళ్లగలనా? అని సతమతమవుతూ బస్సు ఎక్కాను, విజయవాడలో దిగి వెనక్కి వెళ్లిపోతే బాగున్ను,అని అనుకుంటూనే ఎలాగో గుంటూర్ వరకు వచ్చాను. ఎల్షద్దాయ్ చర్చిలో అడుగుపెట్టి ప్రార్ధనలో కూర్చున్నానో లేదో నా భయమంతా ఎటుపోయిందో, ఏమో! ఎంతో సంతోషం, ఆనందంతో నింపబడ్డాను. దేవునికే మహిమ కలుగును గాక! శాంతవర్ధన్ అయ్యగార్కి నా నిండు వందనములు.

---శ్రీమతి.రిబ్కా,నూజివీడు.

## 5. ఉన్న ఊరిలోనే పర్మినెంట్ ఉద్యోగ దీవెనలు

నేను, మా చెల్లి 2008 లో D.S.C. పరీక్షలు వ్రాశాము. నాకు 58.5 మా చెల్లికి 68 శాతం మార్కులు వచ్చాయి. మా చెల్లికైతే ఉద్యోగం వస్తుంది అన్నారు. నా విషయంలో సందేహం! వస్తుందో రాదో అని చెప్తున్నారు. వెంటనే నేను శాంతవర్ధన్ అంకుల్‌గారికి ఫోన్ చేసి మాకు యిలా యిన్ని మార్కులు వచ్చాయి. అంకుల్ మరి నాకు వస్తుందో రాదోననే సందేహం వెలిబుచ్చుతున్నారు. మీరు నా ఉద్యోగం కొరకు ప్రార్ధించండి అని అడిగాను. అంకుల్ సంగతి విని. మీ యిద్దరికి దేవుడు మీరుంటున్న ఊళ్లోలోనే ఉద్యోగాలు యిస్తాడు. ఏం భయపడొద్దు అని ప్రార్ధించి ధైర్యం చెప్పారు. అంకుల్ ప్రార్ధించి చెప్పినట్లే అద్భుతంగా దేవుడు నాకు, మా చెల్లికి ఇద్దరికి రాజమండ్రి మున్సిపాలిటిలోనే ఉద్యోగాలు యిచ్చారు. మేమైతే ఎక్కడో దూరంగా పోస్టింగ్ వేస్తారేమో కంగారు పడ్డాము. అంకుల్‌గారి ప్రార్ధన వలన ఎక్కడికి వెళ్ళనవసరం లేకుండా ఒకే చోట వుండి ఉద్యోగాలు చేసుకునేట్టుగా దేవుడు మమ్ములిరువురిని మాయింటికి దగ్గరలోనే నియమించాడు. దేవుని నామానికే మహిమ కలుగునుగాక! మా నిమిత్తం ప్రార్ధించిన అంకుల్‌గారికి వందనాలు.

---కుమారి.నీలిమ,నందన,రాజమండ్రి.



## 6.గడ్డ కరిగి పోయి మగబిడ్డపుట్టాడు [ప్రవక్త వాక్కు ఫలించింది.]

గత 8 సంIIరాలుగ నేను దేవున్ని నమ్ముకొని ఎల్షద్దాయ్ చర్చిలో శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే ఆల్‌నైట్‌ప్రేయర్స్‌లో పాల్గొంటూ అయ్యగారి ప్రార్ధనల ద్వారా, ఎన్నో మేలులను పొందుకున్నాను. నా సాక్ష్యమేమంటే: మా వదినకి మొదటి సారి గర్భం వచ్చినప్పుడు డాక్టర్లు పరీక్షించి కడుపులో గడ్డ వుంది అబార్షన్ చేయాలని చెప్పి గడ్డ తీసి అబార్షన్ చేశారు. మరలా వెంటనే గర్భం ధరించి డాక్టర్ల దగ్గరకు వెళ్తే వారు యిప్పుడు కూడా గడ్డ వుంది అబార్షన్ చేయక తప్పదు అని అనగా అమె నాతో ఎంతో కన్నీటితో విషయమంతా చెప్పగా నేను వెంటనే ఆమెకు శాంతవర్ధన్ అయ్యగారి ప్రార్ధనల గురించి చెప్పి నీవు తప్పక నాతో రా, అయ్యగారి ప్రార్ధనలో బలం వుంది, శక్తి వుంది అని చెప్పి మా వదినను శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు తీసుకొని వచ్చి ప్రార్ధన చేయించాను. శాంతవర్ధన్ అయ్యగారు ప్రార్ధించి, 'నీ కడుపులో ఈసారి గడ్డకాదు బిడ్డే వుంది పో! దేవుడు నీకు చక్కని మగబిడ్డను దయచేస్తాడు' అని చెప్పారు. అయ్యగారి వాక్కు ఫలితంగా మరలా ఆసుపత్రికి వెళ్ళి పరీక్ష చేయించుకోగా డాక్టర్లు 'అమ్మా! నీ కడుపులో గడ్డేలేదు, లోపల శిశువు కూడా చక్కగా వుంది కంగారు పడాల్సిన పనేలేదు అని చెప్పారు. అంతేగాక అయ్యగారు చెప్పినరీతిగా సుఖప్రసవం జరిగి చక్కని మగబిడ్డను దేవుడు దయచేశాడు. దేవునికే మహిమ. ప్రార్ధించిన శాంతవర్ధన్ అయ్యగారికి మా హృదయ పూర్వక వందనాలు.

---శ్రీమతి.ఎస్తేరు, గణపవరం.



## 7. రాకపోకలలో సముద్రంపై తోడైయున్న దేవుడు

నేను క్రమంగా గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే ఆల్‌నైట్‌ప్రేయర్‌కి వస్తున్నాను. దేవుడు మా జీవితంలో ఎన్నెన్నో అద్భుతాలు చేశాడు. మార్చి ఆల్‌నైట్‌ప్రేయర్‌కి వచ్చినప్పుడు నా యిద్దరు కూమారులు బిజినెస్ పని మీద విదేశాల్లో 22 గంటలు ఓడలో ప్రయాణం చేయాల్సి వుండగా అయ్యగారికి చెప్పి ప్రార్థన చేయించినాను. అ సమయంలో జపాన్ విలయం సంభవించింది. ఆ రోజు సూపర్ మూన్ అట. నాకా విషయం తెలియదు. కానీ అయ్యగారు ప్రార్థించారు. క్షేమంగా నీబిడ్డలిరువురూ వెళ్ళి తిరిగి క్షేమంగా వస్తారు అని అన్నారు. అలాగే నా బిడ్డలిద్దరూ క్షేమంగా తిరిగి వచ్చారు. ఆరోజుల్లో ఏదో వొక విపత్కర పరిస్థితులు సంభవిస్తాయని చెప్పారు. కానీ అద్భుతంగా దేవుడు అయ్యగారి ప్రార్థనాలించి ఎటువంటి నష్టం వాటిల్లకుండా వారిని క్షేమంగా తీసుకొచ్చారు. దేవునికే మహిమ కులుగును గాక!అలాగే మా బంధువులలో ఒక అమ్మాయికి 8వ నెల గర్భిణి, కానీ నొప్పులు వచ్చాయి. ప్రసవ దినాల్లో ఎంతో క్లిష్టపరిస్థితిలో వుండగా వుమ్మనీరు పడిపోయింది, వైద్యులు పెద్ద ప్రాణానికే ప్రమాదమని చెప్పగా వెంటనే నేను శాంతవర్ధన్ బ్రదర్‌గారికి ఫోన్ చేసి ప్రార్థన చేయించాను. అద్భుతరీతిగా శాంతవర్ధన్‌గారి ప్రార్థన ద్వారా సుఖప్రసవం జరిగి తల్లీ, బిడ్డ క్షేమంగా వున్నారు. ప్రార్థించిన శాంతవర్ధన్ బ్రదర్ గారికి వందనాలు. దేవునికే మహిమ కలుగును గాక!

మా పెద్దపాప LIC లో WORK చేస్తుంది. ఒక రోజు OFFICE కి బయలు దేరి BUS ఎక్కబోగా కళ్ళుతిరిగి కాలు స్లిప్ అయి బస్ క్రిందకు పడిపోయిందట, కానీ వెంటనే ప్రక్కకు దొర్లిందట దాంతో ఏ అపాయం లేవకుండా దేవుడు ఏ వాహనం ఆ ప్రక్కగా రాకుండా అమె ప్రాణాన్ని కాపాడాడు. మా కోసం నిత్యం ప్రార్థిస్తున్న శాంతవర్ధన్ బ్రదర్ గారి ప్రార్థనలనుబట్టివందనాలు.దేవునికేమహిమ కలుగుగాక!.

---శ్రీమతి. రాధాక్రిష్ణ, హైదరాబాదు.



## 8. మెడిసిన్ పరీక్షల్లో ఘనవిజయం - ఆరోగ్య దీవెన

నా పేరు అనుషా ఇవాంజలిన్. నాకు ఈ పేరు పెట్టింది కూడా శాంతవర్ధన్ అంకులే. మేము అంకుల్‌గారి ప్రార్థనల వలన ఎన్నో మేలులు పొందాము.నాకు ఫ్రీ మెడికల్ సీటు వచ్చింది. కాకినాడలో జాయిన్ అయ్యాను అప్పటి నుండి నేను నుండి ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే శాంతవర్ధన్ అంకుల్ నిర్వహించే ఆల్‌నైట్‌ప్రేయర్‌కి వస్తున్నాను. నా పరీక్షల సమయంలో వొకసారి నా ఆరోగ్యం ఏమీ బాగాలేక ఎంతో అనారోగ్య స్థితిలో పరీక్షలు వ్రాయలేక అంకుల్‌కి ఫోన్ చేసి నా పరిస్థితంతా విన్నవించాను. అంకుల్ నా గురించి, నా ఆరోగ్యం గురించి, నా పరీక్షల గురించి భారంతో ప్రార్థించారు. అలాగే నా తమ్ముడు కూడా ఆరోగ్యం బాగాలేక ఇంజనీరింగ్ డిస్ కంటిన్యూ చేశాడు. మా తల్లిక్కూడా ఆరోగ్యం సరిగా వుండదు. యిటువంటి క్లిష్ట పరిస్థితుల్లో దేవుడు శాంతవర్ధన్ అంకుల్ గారి ప్రార్థనల ద్వారా మమ్మలందరిని ఎంతో బలపరచాడు. నేను మంచి ఆరోగ్యాన్ని పొందుకొని నా యొక్క పరీక్షలు మంచిగా వ్రాయగలిగాను. అంతేగాక నా తమ్ముడు, నా తల్లి యొక్క ఆరోగ్యాలు కూడా కుదుట పడ్డాయి. మమ్ములను సజీవులుగా వుంచిన దేవున్ని మహిమ పరుస్తూ, మా నిమిత్తం భారంతో దేవునికి విజ్ఞాపన చేసిన శాంతవర్ధన్ అంకుల్‌గారికి నా హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నాను. దేవుని ఉచిత కృప నాకు విజయం యిచ్చి డాక్టర్‌గా చేసింది.

---కుమారి. అనుషా, కాకినాడ.



## 9. ప్రార్ధనా తైలం ద్వారా స్వస్థత

నేను గత కొన్ని నెలలుగా శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే ఆల్‌నైట్‌ప్రేయర్‌కి వస్తున్నాను. ఇలా ఆల్ నైట్ ప్రేయర్‌కి క్రమంగా రావడం వలన మేము మా జీవితాల్లో ఎన్నో దైవాశీస్సులు పొందుకున్నాము. నాకు తరచుగా కడుపులో తీవ్రమైన నొప్పి వస్తుంటుంది. వెంటనే నేను హాస్పటల్‌కి వెళ్లేదాన్ని. యిలా కడుపు నొప్పి వచ్చిన ప్రతీసారి హాస్పటల్‌కి వెళ్తుంటే , ఆస్పటల్‌లో వుండే నర్సులు, డాక్టర్లు నేను వెళ్లినప్పుడెల్లా నన్ను చూసి నవ్వేవారు. నేను చాలా బాధపడ్డాను. ఒకసారి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడ్తూ హాస్పటల్‌కి వెళ్దామనుకొని కూడా ఈ సారి ఎలాగైనా హాస్పటల్‌కి వెళ్ళకుంగానే నాకు కడుపు నొప్పి తగ్గిపోవాలి అని అనుకొని శాంతవర్ధన్ అయ్యగారి వద్ద నుండి తెచ్చుకొన్న ప్రార్థనాతైలాన్ని పొట్ట మీద వ్రాసుకొని కొంత ప్రార్థనా నూనె త్రాగాను యేసు నామం స్మరిస్తూ ఎంత అద్భుతమంటే వెంటనే నాకడుపునొప్పి మటుమాయమైంది. సమస్త, మహిమా, ఘనతా దేవదేవునికే చెల్లునుగాక! నానిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అయ్యగారికి నా వందనాలు.

---శ్రీమతి. భారతిరెడ్డి, నర్సరావుపేట.



## 10. మరణంలో నుండి జీవంలోనికి

మేము అన్యులం. దేవున్ని నమ్ముకొని శాంతవర్ధన్ అయ్యగారు గుంటూర్ కన్నావారి తోటలోని ఎల్షద్దాయ్ చర్చిలో ప్రతి నెల 2వ శనివారం రాత్రంతా నిర్వహించే ఆల్‌నైట్‌ప్రేయర్‌కి క్రమంగా వస్తున్నాము. అంతేగాక కోదాడ పట్టణంలోని శాంతవర్ధన్ అయ్యగారి యొక్క ఎల్షద్దాయ్ సంఘ సభ్యులముగా మేము ఎంతో ఆశీర్వాదింపబడ్డాము. 2సం॥రాల నుండి క్రమంగాగుంటూర్‌కు వస్తున్నాము. మొదటి సం॥లో దేవుడు మా అక్కకి మంచి భర్తనిచ్చి ఘనంగా వివాహం జరిగించాడు. అంతేగాక జనవరిలో చక్కని మగబిడ్డను దయ చేశాడు. ఆ బిడ్డకు తీవ్రమైన జబ్బు

చేసి వైద్యులు ఏమాత్రం మేము నమ్మకం చెప్పలేము, కోమాలోకి వెళ్లితే ఇక అంతే తిరిగి కోలుకోడు అని చెప్పారు వైద్యులు. మేము ఎంతో వేదనతో, కృంగి వుండి శాంతవర్ధన్ అంకుల్‌కి ఫోన్ చేశాము. చిన్న బాబు పరిస్థితి గురించి చెప్పి, బ్రతికిస్తే దేవుడే బ్రదతికిస్తాడు ప్రార్ధన చేయమని కోరాము. డాక్టర్లు కూడా మేమైతే ఏం చేయలేం, బ్రతికిస్తే దేవుడే బ్రతికించాలని ఖండితంగా చెప్పిన విషయం అయ్యగారికి చెప్పాం. కానీ అయ్యగారి బలమైన,శక్తివంతమైన ప్రార్ధన ద్వారా దేవుడు చిన్న బాబును మరణం నుండి జీవంలోనికి దాటింపజేసియున్నాడు. అద్భుత రీతిగా 2రోజులు కోమాలో వున్న చిన్నబాబు 3వ రోజు జీవంతో వుండటం చూసి డాక్టర్లే ఆశ్చర్యపోయారు. ఇంతగొప్ప అద్భుత కార్యం చేసిన దేవదేవునికి మహిమ కలుగును గాక! బాబు నిమిత్తం ప్రార్థించి అయుష్షును పొడిగింప చేయుటకు ఎంతో భారంతో ప్రార్థించిన శాంతవర్దన్ అంకుల్‌గారికి మా ప్రత్యేక వందనాలు.అలాగే 7సార్లు క్రమంగా ఆల్‌నైట్‌ప్రేయర్‌కి వచ్చిన మాకు మొదటగా మా అక్క వివాహం ఘనంగా జరిగింది. తర్వాత నా వివాహం గురించి ఎన్నో సంబంధాలు చూస్తున్నారు. కట్నం దాకా వచ్చి ఆగిపోతున్నాయి. నేను ఎంతో నిరాశలో వుండి అంకుల్‌తో, 'అంకుల్ నేను రక్షింపబడ్డాను, నాకు దేవున్నేరిగిన బిడ్డే భర్తగా కావాలని' చెప్పి ప్రార్ధన చేయించుకున్నాను. అద్భుతంగా అంకుల్ ప్రార్ధన ద్వారా దేవుడ్నెరిగిన బిడ్డను నా ప్రభువు భర్తగా నాకు అనుగ్రహించాడు. దేవునికే మహిమ కలుగును గాక! ప్రార్థించిన అంకుల్‌గారికి వందనస్తురాలిని.

---శ్రీమతి. సాహితిచౌధురి, కోదాడ.



## 11. గర్భధారణ దీవెన

మేము గత 2సం॥రాల నుండి శాంతవర్దన్ అయ్యగారు నిర్వహిస్తున్న ఆల్‌నైట్‌ప్రేయర్‌కి వస్తున్నాము. అందును బట్టి మా జీవితాలలో ఎన్నో అద్భుతాలను, మేళ్లను అనుభవించాము. అంతేగాక ఆత్మీయంగా కూడా ఎంతో ఎదుగునట్లు ప్రభువు కృప చూపుతున్నాడు. మా చిన్నబాబుకి వివాహమై 4సం॥రాలు అయినా సంతానం లేక అతని భార్యకు 2 సార్లు అబార్షన్ కూడా జరిగినటువంటి పరిస్థితిలో కృంగి వుండగా 7 సార్లు క్రమంగా ఆల్‌నైట్‌ప్రేయర్‌కి హాజరవుతూ, శాంతవర్థన్ అయ్యగారి ప్రార్ధనతో, మా చిన్న కోడలిని కూడా అయ్యగారి వద్దకు తెచ్చి ప్రార్ధన చేయించాను. అద్భుతంగా దేవుడు నా కోడలి గర్భాన్ని తెరచాడు. ఇప్పుడు మా కోడలికి 3వ నెల గర్భిణి. సుఖప్రసవం కొరకు ప్రార్థించండి. ప్రార్థించిన అయ్యగారికి వందనాలు. దేవునికే మహిమ కలుగును గాక!

---శ్రీమతి. రాజకుమారి,కొయ్యలగూడెం.

## 12. ఆపరేషన్ తప్పిపోయింది-అద్భుత స్వస్థత

